# भारत का राजपत्र
# The Gazette of India

భారత రాజపత్రము

असाधारण

EXTRAORDINARY

అసాధారణ

भाग XVI अनुभाग 1

**Part XVI Section 1**

భాగము XVI అనుభాగము 1

प्राधिकरण द्वारा प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | मंगलवार | २२ मार्च, २०२२ | माघ | खंड.३ |
| No.1 | New Delhi | Tuesday | 22 March, 2022 | Magha | Vol.3 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | మంగళవారం | 22 మార్చి, 2022 | మాఘ | సంపుటము.3 |


MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 22nd February, 2022

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Environment (Protection) Act, 1986 (Act No.29 of 1986) (2) The Central Educational Institutions (Reservation in Admission) Act, 2006 (Act No.5 of 2007) (3) The National Waterways Act, 2016 (Act No.17 of 2016) (4) The Muslim Women (Protection of Rights on Marriage) Act, 2019 (Act No.20 of 2019) (5) The Union Territory Goods and Services Tax Act, 2017 (Act no.14 of 2017) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) పర్యావరణ (పరిరక్షణ) చట్టము, 1986 (1986లోని 29వ చట్టము), (2) కేంద్రీయ విద్యా సంస్థల (ప్రవేశములో ప్రత్యేకీకరణ) చట్టము, 2006 (2007లోని 5వ చట్టము), (3) జాతీయ జలమార్గముల చట్టము, 2016 (2016లోని 17వ చట్టము) (4) ముస్లిం మహిళా (వివాహంపై హక్కుల సంరక్షణ) చట్టము, 2019 (2019లోని 20వ చట్టము) (5) సంఘరాజ్యక్షేత్ర వస్తువుల మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 14వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ముస్లిం మహిళా (వివాహంపై హక్కుల సంరక్షణ) చట్టము, 2019
## 2019లోని 20వ చట్టము

(31 జూలై, 2019)

వివాహిత ముస్లిం మహిళల హక్కులను సంరక్షించుటకు మరియు వారి భర్తలచే తలాక్ అని చెప్పుట ద్వారా ఇవ్వబడిన విడాకులను నిషేధించుటకు మరియు అందుకు సంబంధించిన లేదా వాటి ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.

భారత గణరాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది చట్టము చేయబడినది.

### అధ్యాయము-1
### ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ముస్లిం మహిళా (వివాహంపై హక్కుల సంరక్షణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది జమ్ము కాశ్మీరు* రాజ్యము మినహా యావత్ భారతదేశమునకు విస్తరించును.

(3) ఇది 2018 సెప్టెంబరు 19వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించవలెను.

---

* అధిసూచన నెం. ఎస్.ఓ.3912 (ఈ), తేదీ 30 అక్టోబరు, 2019 ద్వారా ఈ చట్టము జమ్ము మరియు కాశ్మీరు సంఘరాజ్యక్షేత్రమునకు మరియు లడ్డాఖ్ సంఘరాజ్యక్షేత్రమునకు వర్తించును.

2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరు విధముగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "ఎలక్ట్రానిక్ ప్రరూపము" అను పదబంధము సమాచార సాంకేతిక చట్టము, 2000 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (ఆర్)లో ఒసగబడిన అర్థమునే కలిగి ఉండును. 2000లోని 21వది.

(బి) "మెజిస్ట్రేటు" అనగా వివాహిత ముస్లిం మహిళ నివసించు ప్రాంతములో, క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973 క్రింద అధికారితా పరిధిని వినియోగించు మొదటి తరగతి న్యాయిక మెజిస్ట్రేటు అని అర్థము. 1974లోని 2వది.

(సి) "తలాక్" అనగా తలాక్-ఇ-బిద్దత్ లేదా ముస్లిం భర్త చేత తక్షణము చెప్పబడిన మరియు రద్దు చేయలేని విడాకుల యొక్క ప్రభావము కలిగిన తలాక్ యొక్క అదే విధమైన ఏదైనా ఇతర ప్రరూపము అని అర్థము.

## అధ్యాయము-2

## తలాక్ ప్రఖ్యానించుట చెల్లనిది, చట్టవిరుద్ధమైనది

3. ఒక ముస్లిం భర్త తన భార్యకు పదముల ద్వారా మౌఖికంగా గాని లేదా వ్రాతపూర్వకంగా గాని లేదా ఎలక్ట్రానిక్ ప్రరూపంలో గాని లేదా ఇతర ఏ విధంగానైనను తన భార్యకు చెప్పిన తలాక్ చెల్లనిది మరియు చట్టవిరుద్ధమైనదగును. తలాక్ చెల్లనిది మరియు చెట్ట విరుద్ధమైనదగుట.

4. 3వ పరిచ్ఛేదములో నిర్దేశించినట్లుగా తన భార్యకు తలాక్ చెప్పిన ఎవరైనా ముస్లిం భర్త, 3 సంవత్సరాల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను మరియు జరిమానాతోను శిక్షింపబడును. తలాక్ చెప్పినందుకు శిక్ష.

## అధ్యాయము-3

## వివాహిత ముస్లిం మహిళల హక్కులకు సంరక్షణ

5. తత్సమయమున అమలునందున్న ఏదైనా ఇతర శాసనములోని నిబంధనల యొక్క సాధారణతకు భంగము కలగకుండా, తలాక్ చెప్పబడిన ఒక జీవన భత్యము.

వివాహిత ముస్లిం మహిళ, ఆమెకు, ఆమేపై ఆధారపడిన సంతానమునకు, మెజిస్ట్రేటు నిర్ధారించునట్టి జీవన భృతి మొత్తమును ఆమె భర్త నుండి పొందుటకు హక్కు కలిగియుండును.

మైనరు పిల్లల అభిరక్షణ.

6. తత్సమయమున అమలునందున్న ఏదైనా ఇతర శాసనములో ఏమున్నప్పటికినీ, ఒక వివాహిత ముస్లిం మహిళ ఆమె భర్త చేత తలాక్ చెప్పబడిన సందర్భములో, మెజిస్ట్రేట్ నిర్ధారించునట్లుగా తన మైనరు పిల్లల అభిరక్షణకైన హక్కును కలిగి ఉండును.

సంజ్ఞేయమైన రాజీకి వీలున్న, మొదలగు అపరాధము.

1974లోని 2వ చట్టము.

7. క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973లో ఏమున్నప్పటికినీ,-

(ఎ) తనకు తలాక్ చెప్పబడిన వివాహిత ముస్లిం మహిళ తాను లేదా తన వివాహమునకు సంబంధించిన లేదా రక్త సంబంధీకుడైన ఎవరైనా వ్యక్తి ద్వారా జరిగిన అపరాధమును గురించిన సమాచారమును పోలీసు స్టేషన్‌లో ఇన్‌ఛార్జ్ అధికారికి అందించినచో, ఆ అపరాధము ఈ చట్టము క్రింద శిక్షింపదగిన ఆ అపరాధము, సంజ్ఞేయమైనదగును;

(బి) మెజిస్ట్రేట్ అనుమతితో, వివాహిత ముస్లిం మహిళపై తలాక్ చెప్పబడినపుడు, ఈ చట్టము క్రింద శిక్షింపదగిన అపరాధము ఆయన నిర్ధారించినట్టి నిబంధనలు మరియు షరతులపై రాజీకి వీలున్న అపరాధమగును.

(సి) నిందితునిచే దాఖలు చేయబడిన దరఖాస్తుపై తలాక్ చెప్పబడిన ముస్లిం వివాహిత మహిళను విచారించిన తరువాత, అట్టి వ్యక్తికి బెయిలు మంజూరు చేయుటకు తగిన కారణములు ఉన్నవని సంతృప్తి చెందిననే తప్ప, మేజిస్ట్రేటు, ఈ చట్టము క్రింద శిక్షింపదగిన అపరాధమునకు నిందితుడైన ఏ వ్యక్తిని విడుదల చేయరాదు.

8. (1) ముస్లిం మహిళా (వివాహంపై హక్కుల సంరక్షణ) రెండవ అధ్యాదేశము, 2019 (2019లోని 4వ అధ్యాదేశము) ఇందు మూలముగా రద్దు చేయడమైనది. రద్దు మరియు వ్యావృత్తులు.

(2) అట్లు రద్దయినప్పటికినీ, ముస్లిం మహిళా (వివాహంపై హక్కుల సంరక్షణ) రెండవ అధ్యాదేశము, 2019 (2019లోని 4వ అధ్యాదేశము) క్రింద చేసిన లేదా తీసుకొనిన చర్య దేనినైనా, ఈ చట్టపు నిబంధనల క్రింద చేసిన లేదా తీసుకొనిన చర్యగా భావించవలెను.